



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు 9





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) :** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది.

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి. జీవో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీవో అమలు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

**అయోమయంలో ఆశవాహలు....**

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల మొదటి దశలో భాగంగా జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలకు నిర్వహణకు గురువారం ఉదయం 10:30 గంటలకు నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో అధికారులు నామినేషన్ల స్వీకరణ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పలుచోట్ల నామినేషన్లను స్వీకరించారు. మధ్యాహ్నం తర్వాత హైకోర్టులో విచారణ అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆశావాహులు అయోమయానికి గురయ్యారు. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు ఉంటాయో.... అసలు ఎన్నికలు జరుగుతాయా లేదో నని ఆందోళనకు గురవుతున్నారు.

**భగ్గుమన్న బీసీ వాదులు...**

హైకోర్టు స్థానిక ఎన్నికల బీసీ రిజర్వేషన్లపై స్టే ఇవ్వడంతో ప్రభుత్వంపై బీసీ వాదులు భగ్గుమన్నారు. ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని పలువురు బిసి

- తాత్కాలికంగా నిలిపివేత
- స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్....
- అయోమయంలో ఆశావహులు
- ప్రభుత్వంపై భగ్గుమంటున్న బీసీ వాదులు
- మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడో...?

ప్రతినిధులు ఆరోపించారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ఒక వైపు చెబుతూనే మరోవైపు రిజర్వేషన్లపై అభ్యంతరం తెలుపుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు.

# తప్పెవరది...?

- ఫినాయిల్ తాగిన పదవ తరగతి విద్యార్థి
- మహాత్మా జ్యోతిరావుపూలే వసతి గృహంలో ఘటన
- కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి హర్షవర్ధన్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (అక్టోబరు 09): మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థి ఫినాయిల్ తాగడంతో అస్వస్తతకు గుర్తై ఆసుపత్రిలో చికిత్స పొందిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలానికి చెందిన మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి వద్ద అద్దె భవనంలో కొనసాగుతుంది. ఫరూఖ్‌నగర్ మండలం చిల్కమర్రి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి నుండి చదువుకుంటూ ప్రస్తుతం పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా గురువారం ఉదయం విద్యార్థి హర్షవర్ధన్ గురుకుల పాఠశాలలోని తమ డార్మిటరీ గదిలో ఉన్న స్టీల్ వాటర్ బాటల్‌లోని ఫినాయిల్‌ను తాగాడు. దీంతో ఆ విద్యార్థిని వెంటనే షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థి హర్షవర్ధన్ పరిస్థితి స్థిమితంగానే ఉంది. మిగతా 2లో

## ‘హైకోర్టు స్టేతో’...

# అయోమయం...

2 లో

- స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్..
- ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే..
- నిలిచిపోయిన నామినేషన్ల ప్రక్రియ
- రిజర్వేషన్లు ఉంటాయా.. ఊడతాయా?
- అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళన
- మొదటి రోజు జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు నిల్
- ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన 8 నామినేషన్లు
- కాంగ్రెస్ నుంచి 6, ఇండిపెండెంట్ 2 నామినేషన్లు దాఖలు

### బీసీ రిజర్వేషన్ ఒక డ్రామా : రామాగౌడ్, జిల్లా బీసీ సంఘం నాయకులు



42 శాతం బీసీ రిజర్వేషన్ ఒక డ్రామా. సీఎం రేవంత్‌రెడ్డి 22 నెలలుగా కాలయాపన చేస్తూ స్థానిక ఎన్నికలను వాయిదా వేశారు. మొదటి నుంచే పరిపాలనలో జరుగుతున్న అన్ని తప్పులను ఎత్తి చూపినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా బీసీల భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టింది. జీవో నెంబర్ 9పై హైకోర్టు నిలుపుదలకు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంమే కారణం. బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారు. ఉచిత రవాణ అంటూ ఆర్టీసీ చార్జీలు పెంచుతూ సమాన్యులపై భారం మోపుతున్నారు.

# జీతాలు రాక బతుకులు ఆగం..!

- జిపిఎస్‌లకు 7నెలలుగా జీతాలు లేక అవస్థలు..
- ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైనం
- పంచాయతీ పాలనపైనా ప్రభావం..




వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): గ్రామపరిపాలన,పారిశుద్ధ్యం,తాగునీటిసరఫరా, మొక్కల సంరక్షణ.. ఇలా ప్రతీ పనిసాఫీగా సాగేలా ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ కి ఒక పంచాయతీ కార్యదర్శిని నియమించింది. మిగతా 2లో

## 'హైకోర్టు స్టేతో'...

# అయోమయం...



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9పై కూడా హైకోర్టు స్టే విధించింది. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు పులిస్టాప్ పడింది. హైకోర్టు స్టే'తో అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం ప్రకటించినా హైకోర్టు స్టే' ఇవ్వడం వల్ల పోటీ చేసే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. హైకోర్టు 42 శాతంతో రిజర్వేషన్లు ద్వారా విడుదల చేసిన రిజర్వేషన్లు ఉంటాయా? ఊడుతాయా అనే ఆలోచనలో అభ్యరులున్నారు. రిజర్వేషన్ తగ్గిస్తే ఈ రిజర్వేషన్లు మళ్లీ మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొందరికి రిజర్వేషన్లు అనుకూలంగా ఉండగా మరికొందరికి విరుద్ధంగా ఉన్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం హైకోర్టు తీర్పు వెల్లడించే వరకు వేచి ఉండాల్సిందేనని చర్చించుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో 21 జడ్పీటీసీ స్థానాలు ఉండగా ఇందులో మహిళలకు 9 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఎస్టీలకు 3, ఎస్సీలకు 4, బీసీలకు 9, జనరల్ 5 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఎస్సీలకు కేటాయించిన 4 స్థానాల్లో శంకర్‌పల్లి, చేవెళ్ల ఎస్సీ జనరల్ కాగా షాబాద్, కందుకూరు జడ్పీటీసీ స్థానాలు ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. మొదటి విడతలో గురువారం ఉదయం 10 జడ్పీటీసీలు, 110 ఎంపీటీసీ స్థానాల్లో నోటిఫికేషన్ విడుదల చేశారు.

**ఎంపీటీసీ స్థానాలకు 8 నామినేషన్లు దాఖలు..**

చేవెళ్ల డివిజన్‌లో 4 మండలాలు, కందుకూరు డివిజన్‌లో 5 మండలాల్లో, రాజేంద్రనగర్ డివిజన్‌లో శంషాబాద్ జడ్పీటీసీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. తొలి విడతలో ఎన్నికలు జరిగే 10 మండలాల నుంచి జడ్పీటీసీ స్థానాలకు కనీసం ఒక్క నామినేషన్‌లు కూడా దాఖలు కాలేవు. కానీ కందుకూరు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల నుంచి ఎంపిటీసీ స్థానాలకు 8 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఆరుగురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. నామినేషన్ సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జీతాలు రాక బతుకులు ఆగం..!

**మొదటిపేజీ తరువాయి...** రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు లేని ప్రాంతాల్లో పాలనపరమైన సమస్యలు పరిష్కరించేందుకు jps పరీక్ష రాసి రోస్టర్ కమ్ మెరిట్ ఆధారంగా తరువాత మెరిట్ ఉన్న వారిని OPS గా విధుల్లోకి తీసుకున్నారు.రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వీరిపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. వేతనాల్లో భారీ తేడా ఉన్నా.. సమాన విధులు నిర్వహిస్తున్నా సకాలంలో జీతాలు అందించడం లేదు.వికారాబాద్ జిల్లాలో 36 మంది ఔట్ సోర్సింగ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు.ప్రతి నెలా రూ.15 వేల జీతాన్ని చెల్లిస్తుండగా, 7 నెలలుగా ఆ మొత్తాన్నీ ప్రభుత్వం మంజూరు చేయడం లేదు.ఇప్పటికే గ్రామాల్లో నిధుల్లేక అప్పులుచేసి పనులు చేయిస్తున్నామని ఓపీఎస్ లు వాపోతున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా రోజువారీ, ఎన్నికలు తదితర విధులు నిర్వహిస్తున్నాగుర్తింపు లేకుండా పోతోందని పేర్కొంటున్నారు. వేతనాలు చెల్లించాలని, జేపీఎస్ గుర్తించాలని ఇటీవల కలెక్టర్,డీపీవో వద్ద మొరపెట్టుకున్నారు.

**వెంటాడుతున్న ఆర్థిక కష్టాలు:**

వికారాబాద్ జిల్లాలో ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు (ఓపీఎస్) ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. 7 నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఇబ్బందు ల పాలవుతున్నారు. పంచాయతీ సెక్రటరీలు, జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ సమానమైన వేతనం అందించడం లేదని నిరుత్సాహానికి గురవుతున్నారు. ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు భరోసా కరువైంది. 2017లో ప్రభుత్వం విడుదల చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి భర్తీ నోటిఫికేషన్ ద్వారా పంచాయతీ కార్యదర్శుల పరీక్ష రాసి మెరిట్, రోస్టర్ పాయింట్ల ద్వారా ఎంపికయ్యా రు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి నెలకు రూ. 15,000 వేతనం మాత్రమే అందిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే అర కొర వేతనం ఏ నెలకు ఆ నెల కాకుండా సుమారు 3 నెలల కోసారి ఇస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఏడు నెలలుగా అందని వేతనాలు..**

జిల్లాలో 20మండలాలపరిధిలో ప్రస్తుతం 36 మంది ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు.వీరికి నెలకు సుమారు రూ.19వేలు చెల్లిస్తుండగా.. అందులో కాంట్రాక్టర్ కమీషన్, జీఎస్టీ, వంటివి పోగా రూ.15000 వరకు చేతికందుతున్నాయి. రెగ్యులర్ సిబ్బందితో సమానంగా విధులు నిర్వహిస్తున్న వీరికి అందిస్తున్న వేతనం అరకొరే. అయినా గ్రామాల్లో ఏ చిన్న సమస్య రాకుండా చక్కబెడుతున్నారు. రెగ్యులర్ కార్యదర్శులకు ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నప్రభుత్వం.. ఔట్సోర్సింగ్ కార్యదర్శులకు మాత్రం మూడునెలలకు ఒకసారి విడుదల చేస్తోంది. ఈ సంవత్సరంప్రారంభం నుంచి ఇప్పటివరకు 7 నెలల వేతనాలుపెండింగ్లో ఉన్నాయి. ఉన్నతాధికారుల వద్ద ఎంత మొరపెట్టుకుంటున్నా.. రేపుమాపుఅంటూకాలయాపనచేస్తున్నారే తప్పా స్పందించడం లేదని వాపోతున్నారు.చేతిలో చిల్లిగవ్వ లేక కుటుంబాల పోషణ కోసం నానా తంటాలు పడుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### –బిజేపి కొందుర్గు మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి

కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 9): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా నిరూపితం అయ్యిందని బిజేపి కొందుర్గు మండలాధ్యక్షులుసి లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజిక వర్గాన్ని ఉద్ధరిస్తున్నట్లు షో చేసి, చట్టం ముందు బోక్కా బోర్లా పడిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగవని ముందే ఊహించారని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలాన్ని వృధా చేసిందని, బీసీ రిజర్వేషన్ల విషయంలో తక్షణమే బీసీ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆపి, ఎలా ముందుకు వెళితే ఎన్నికలు జరుగుతాయానేది ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని, స్థానిక సంస్థల ఎన్నికలు



ఎప్పుడు నిర్వహించినా, కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, నాయకులు బోయ అశోక్, యాదయ్య, శేఖర్, మహేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పెవరది...?

**మొదటిపేజీ తరువాయి...** తప్పెవరిది.....? గురుకుల వసతి గృహంలో ఫినాయిల్ తాగిన విద్యార్థి హర్షవర్ధన్ విషయంలో ఎన్నో అనుమానాలు, ప్రశ్నలు వెల్లడవుతున్నాయి. గతంలో కూడా కేశంపేట మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు పలు సమస్యలు ఎదుర్కోవడం పాఠకులకు విదితమే. కాగా ప్రస్తుతం విద్యార్థి హర్షవర్ధన్ వ్యవహారంలో అసలు డార్మెటరీ గదిలో ఫినాయిల్ నిలువ ఎందుకు ఉంచాల్సి వచ్చింది ? మంచినీరు సేవించే స్టీల్ వాటర్ బాటల్‌లో ఫినాయిల్ పోయాల్సిన అవసరం ఎవరికి ఉంది..? ఇది ఆకతాయి విద్యార్థులు ఎవరైనా చేసిన పనా..? లేక గురుకుల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఫినాయిల్ పోసిన స్టీల్ వాటర్ బాటిల్ డార్మెటరీ గదిలో ఉంచారా అనే పలు ప్రశ్నలు వెల్లడవుతున్నాయి. గురుకులంలో ప్రతి విద్యార్థి చేస్తున్న కార్యకలాపాలపై ఒక కన్నేసి ఉండాల్సిన సిబ్బంది అంత నిర్లక్ష్యంగా పిల్లల గదిలో స్టీల్ వాటర్ బాటిల్‌లో ఫినాయిల్ ను ఎందుకు ఉంచారనేది కొసమెరుపు. గురువారం జరిగిన ఈ వ్యవహారంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపితే కాని అసలు తప్పు ఎక్కడ జరిగిందో బయటకు రాని పరిస్థితి ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్కింగ్ చైర్మన్‌గా గంగాని హరికృష్ణ



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)బండ్లగూడ జాగిర్ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్కింగ్ చైర్మన్ గా గురువారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రితం , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లా చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందజేశారు. దీంతో గంగాని హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దళితుల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఎస్సీ కార్పొరేషన్ వైస్ చెర్మన్ జల్పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. మధ్యప్రదేశ్ కు చెందిన ముఖేష్ కుమార్ గుర్దే, మహేశ్వరం మండలం, హార్డ్వేర్ పార్క్ లో లేబర్ గా పని చేస్తున్నాడు. ఈనెల 6న సాయంత్రం 4 గంటలకు ముఖేష్ కుమార్ అతని సహోద్యోగి గా పనిచేస్తున్న ఘనశ్యామ్ (55), మరి కొంతమందితో కలిసి కూరగాయలు కొనడానికి తుక్కుగూడ మార్కెట్ కు వెళ్లారు. సాయంత్రం 6 గంటలకు ముఖేష్ కుమార్, అతని సహోద్యోగి ఘనశ్యామ్ కూరగాయలు కొని ఆటో దగ్గరకు వెళ్లారు. కొంత సమయం తర్వాత ఘనశ్యామ్ ఆటోలో కనిపించలేదు, వెంటనే వారందరూ తుక్కుగూడ మార్కెట్లో ఘనశ్యామ్ కోసం వెతికారు కానీ ఎక్కడ కనిపించలేదు. వెంటనే వారు తమ లేబర్ కాంట్రాక్టర్ తుపారామ్ కు సమాచారం ఇచ్చారు. దీంతో వారందరూ చుట్టుపక్కల ప్రాంతాలలో, వారి బంధువుల వద్ద ఘనశ్యామ్ గురించి వెతికిన ఎక్కడ ఆచూకీ లభ్యం కాకపోవడంతో, పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గంగమ్మ తల్లికి ఘనమైన పూజలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): భారీ వర్షాలు కురిసి చెరువు నిండడంతో రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చే శారు. కందుకూరు మండలం కొత్తగూడ సున్నం చెరువు నిడడంతో గురువారం మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు తాళ్ల నర్సింహ ఆధ్వర్యంలో గంగమ్మకు హారితి ఇచ్చి పూజలు చేశారు. అనంతరం కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల యాదయ్య ముదిరాజ్, డైరెక్టర్లు తాళ్ల బాలేష్ ముదిరాజ్,చీమల శేఖర్, శ్రీశైలం,సత్తయ్య, మల్లేష్,కిరణ్,శ్రీకాంత్,అంజన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై వేధింపులు ఆపాలి

- ఆన్లైన్ పనులు బలవంతం చేయొద్దు
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ ధర్నా
- వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 9):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ ఏ. హేమలత అధ్యక్షత వహించారు. ఆశా వర్కర్లపై జరుగుతున్న వేధింపులు, ఆన్లైన్ పనులను బలవంతంగా మోపడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని యూనియన్ నిర్ణయం తీసుకుంది.

**ఆశా వర్కర్ల పట్ల వేధింపులు పెరుగుతున్నాయి:**

సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఆశా వర్కర్లను సబ్ సెంటర్ ఓపి డ్యూటీలకు బలవంతం చేస్తూ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ డ్యూటీలు చేయడం MLHP డాక్టర్లు, ANMలు, సూపర్వైజర్ల బాధ్యత అని, ఆశా వర్కర్లు మాత్రం ఫీల్డ్ వర్క్‌లో ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కమిషనర్ మరియు డీఎంహెచ్ఓ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు పేర్కొన్నారు.

అయితే, సబ్ సెంటర్ ఓపీ రిజిస్టర్లను ఆశా వర్కర్ల చేత రాయించడం పూర్తిగా నియమ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఇకపై ఓపీ డ్యూటీలు చేయబోమని యూనియన్ తీర్మానం చేసినట్లు తెలిపారు.

**ఏఎన్సీ ఫేక్ రిపోర్టుల ఒత్తిడి:**

ఆశా వర్కర్లను ఏఎన్సీ టార్గెట్ కోసం తప్పుడు (ఫేక్) రిపోర్టులు రాయమని బలవంతం చేస్తున్నారని, ఆధార్ కార్డులు, మొబైల్ నంబర్లు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఫేక్ రిపోర్టులు రాసినప్పుడు ప్రజలు ఆశా వర్కర్లను తప్పుపడుతుండటంతో వారిలో తీవ్ర అసహనం నెలకొన్నట్టు ఆయన తెలిపారు.



ఆశాలు అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం..

ఏఎన్సీగర్భవతుల నమోదు బాధ్యత ఏఎన్ఎంలు, డాక్టర్లు, సూపర్వైజర్లదే అని గుర్తుచేశారు. ఆశా వర్కర్లు ఫేక్ లేకుండా నిజమైన డేటాతో పనిచేస్తామని ఆయన వివరించారు.

**స్పూటం టెస్టులు, ఎన్సీడీ పనుల్లో వేధింపులు:**

జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ స్పూటం టెస్టులు, టీబీ పేషెంట్ల గుర్తింపు, పిహెచ్సీకి రిఫర్ చేసే పనుల్లో ఆశా వర్కర్లు సమర్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. అయితే స్పూటం డబ్బాలను పిహెచ్సీకి మోసుకెళ్లాలని బలవంతం చేయడం వల్ల అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే NCD ప్రోగ్రాంలో పేషెంట్ల వివరాలు పెద్ద రిజిస్టర్లలో రాయమని బలవంతం చేయడం అన్యాయమని తెలిపారు. ఈ పనులు ANMల బాధ్యతలోనే ఉండాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అనవసర ఒత్తిళ్లు, వేధింపులు తక్షణం ఆపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

**యూనియన్ ప్రధాన డిమాండ్లు:**

- ఆశా వర్కర్లను ఆన్లైన్ పనులకు బలవంతం చేయరాదు.
- ఆశా వర్కర్లపై వేధింపులను తక్షణం నిలిపివేయాలి.
- ఇప్పటికే చేసిన సర్వేల బకాయిలను వెంటనే చెల్లించాలి.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోమలత, రాధా, జయ వసంత, యాదమ్మ, కవిత, అనిత, సబియా తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

# శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక...

- చైర్మన్‌గా వనంపల్లి గోపాల్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా ధీరజ్ రెడ్డి
- కోశాధికారిగా రమణా రెడ్డి

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం కాలనీ రోడ్ నంబర్ 12లో గల శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీని గురువారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక మాజీ కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్‌గా వనంపల్లి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కర్కల ధీరజ్ రెడ్డి, కోశాధికారిగా లెంకల రమణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ చైర్మన్‌గా ఎన్నుకున్నకాలనీ వాసులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



స్వామివారికి సేవ చేసే భాగ్యం కలిగడంతో పాటు ప్రజలకు, భక్తులకు కావల్సిన సదుపాయాలు అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.భక్తులకు మెరుగైన సేవలు కల్పించడానికి నూతన కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.అనంతరం ఎన్నికైన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి,ముత్యంరెడ్డి, మహేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, భాస్కర్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కీసర డివిజన్‌లో సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు

- కీసర తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, కార్యకర్తలతో సమావేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 9):** సమాచార హక్కు చట్టం–2005పై అవగాహన సదస్సు కీసర డివిజన్ పరిధిలో నేడు శుక్రవారం ఉదయం 11.00 గంటలకు కీసర తహసీల్దార్ కార్యాలయం (మొదటి అంతస్తు)లో నిర్వహించబడుతుందని ఆర్‌డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ పేర్కొంటూ,.. "సమాచార హక్కు చట్టం ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలిగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అధికారుల పనితీరులో పారదర్శకత, బాధ్యత పెంపొందించడమే ఈ చట్టం ఉద్దేశ్యం. అందుకోసం ప్రతి తహసీల్దార్ కార్యాలయం, సమాచార అధికారులు, కార్యకర్తలు చట్టంలోని నిబంధనలను సరిగ్గా తెలుసుకోవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్‌లోని తహసీల్దార్ కార్యాలయాల పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు, కళా బృందాలు, అలాగే సమాచార హక్కు కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. సమాచార హక్కు చట్టం పట్ల అధికారుల్లో, ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడమే ఈ సదస్సు ఉద్దేశమని ఆర్‌డీవో వెంకట ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# రతన్ టాటా పేరు ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచే ఉంటుంది

▸▸ మొదటి వర్ధంతి సదస్సు సందర్భంగా వక్తల అభిప్రాయం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని, దేశ క్షేమము, ప్రజలకే తన మొదటి ప్రాధాన్యత అన్న మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. రతన్ టాటా ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం మెహిదీపట్నం లోని సెంటెన్స్ మహిళా (ఆటోనమస్ ) ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విలువలు మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దర్శినికుడు అని,దేశాభివృద్ధి ప్రజా శ్రేయస్సు ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన రతన్ నావల్ టాటా చిరస్మయమని అన్నారు. రతన్ టాటా ఉప్పు నుండి మొదలుకొని విమాన యానం రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలని ఉదాహరణలతో వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ. పాట్రిక్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ.. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయిందని ప్రతి తరానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. లాభా పేక్ష లేకుండా ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ విప్లవం సృష్టించిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని దేశం కోసం ప్రజల కోసం పనిచేసిన పారిశ్రామిక దిగ్గజ అని అన్నారు. సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఏ విజయ రాణి ప్రసంగిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త,నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం రతన్ టాటా అని అన్నారు. సెంటెన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్ ఓ డి శ్రీమతి మహిత దావల స్వాగతం ఉపన్యాసం చేస్తూ రతన్ టాటా పారిశ్రామికంగా తాను ఎదుగుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:HAYATHNAGAR**

O.S. NO. 840 OF 2025

Between:

Kaparthi Amarnath &another ..Plaintiffs

AND

The Tahsildar, Hayathnagar Revenue Mandal, At: Hayathnagar ..Defendants

NOTICE

That the above named Plaintiffs filed the aboveLegal Heirs Suit filed for Declaration to declare them as Legal Heirs of deceased LATE. KAPARTHI BHEEM RAO, who died intestate on 12.08.2013, due to ill-heath by leaving behind the Plaintiffsas her legal heirs against you and another and the above suit is pending before the Hon'ble Prl. Junior Civil Judge, Ranga Reddy District At: Hayathnagar and the above petition is posted on 24.10.2025 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 24.10.2025 at 10.30 A.M. either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEUDLE PROPERTY

All that a parcel of land styled as plot No. 77 in Sy.No. 18 admeasuring 206 Sq. yard., equalent to 172.30 Sq. Meters froming part of layout plan approved by the Grampanchayath hayathnagar Village, Ranga Reddy District situated at hayathnagar Khalsa Village and Grampanchayath, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded by: North: Plot No.78, south: Colony boundary, East: Plot No.76, West: 30' wide Road.

//(BY ORDER OF THE COURT)//

M/s. **B. MADANNA ,**
**P. GURUVA REDDY, S. KISHAN**
Advocates
Ibrahimpatnam, R.R. District
Cell No. 9951275450
Counsel for Plaintiff

# కాంగ్రెస్ పార్టీ అరెస్టులకు భయపడం

▶▶ గండిపేట్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను హౌస్ అరెస్టులు ▶▶ ఆర్టీసీ చార్జిలు పెంచినందుకు

నిరసన చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం: రావుల కోళ్ల నాగరాజ్







గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) ఆర్టీసీ చార్జీలు తగ్గించాలని గురువారం బస్ భవన్ ముట్టడికి వెళ్తున్న గండిపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.ఆర్టీసీ చార్జీలు అడ్డగోలుగా పెంచినందుకు నిరసనగా బస్ భవన్ ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిరసనకు వెళ్తుంటే తమను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన పథకాలతో ప్రజలను మాయ చేసి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రవేశపెడుతున్నామని ప్రగల్భాలు పలికి బస్సుల సంఖ్యను తగ్గించిందని గుర్తు చేశారు. దీంతోపాటు భారీగా ఆర్టీసీ టికెట్ చార్జీలను పెంచి పురుషుల పై అధిక భారం పెంచి జేబులకు చిల్లు కొడుతున్నారని మండిపడ్డారు. ఇలా ఒకరికి ఫ్రీ మరొకరిపై అధిక భారం మోపడంతో ప్రజలను మోసం చేసినట్లు కాదని ప్రశ్నించారు?. 1353 కోట్ల బకాయిలు ఇవ్వకుండా ఆర్టీసీ ని ప్రైవేటుపరం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న హామీలు ప్రజలకు అందే వరకు తమ పోరాటం ఆగదని. బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఎన్ని కేసులు పెట్టినా. ఇబ్బందులు గురిచేసిన వెనకడుగు వేసేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, వట్టినాగులపల్లి రెండవ వార్డ్ అధ్యక్షుడు బక్కాని సాయికుమార్, రాముడు యాదవ్, గంగాని రవికుమార్, శాంతి నాయక్, గాజుల చంద్రశేఖర్, సుగుణ స్వర్ణ దేవి, శ్యాముల్,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ : చేవెళ్ల ప్రొహిబిషన్-ఎక్సైజ్ సీఐ శ్రీలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09)ః రిటైల్ మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చేవెళ్ల ప్రొహిబిషన్-ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ....చేవెళ్ల ప్రొహిబిషన్-ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 2025-27 సంవత్సరానికి 27మద్యం దుకాణాల లైసెన్స్ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల స్టేషన్ పరిధిలో 3మద్యం దుకాణాలకు రిజర్వేషన్ కేటాయించినట్లు, ఎస్ఎస్‌బి 094 ఎస్సీ కేటగిరి, ఎస్ఎస్‌బి 097, ఎస్ఎస్‌బి 110గౌడ సామాజిక వర్గానికి కేటాయించినట్లు తెలిపారు. మిగిత 24మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. రిటైల్ మద్యం షాపుల నిర్వహణ 1వ తేది డిసెంబర్ 2025 నుంచి 30 నవంబర్ 2027 వరకు నడిపించుకునేందుకు కొత్త లైసెన్స్‌లకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 21సంవత్సరాల కంటె ఎక్కువ వయస్సు కలిగినవారు ఎవరైన దరఖాస్తు చేసుకోవచ్చని, రూ.3లక్షలు(నాన్ రిఫండబుల్) డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పేరిట డీడీ, చలాన్ల ద్వారా చెల్లించాలన్నారు. మద్యం దుకాణాల కోసం తమ దరఖాస్తులను డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, చేవెళ్ల స్టేషన్ మద్యం దుకాణాలకు తెలంగాణ ఎక్సైజ్ అకాడమీ బండ్లగూడలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న చివరి గడువు అని తెలిపారు.

## బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): హైదరాబాద్ ఈ బైక్, కోమకి పేరుతో జల్ పల్లి కార్గో రోడ్డు, గణేష్ నగర్ లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ బైక్ షోరూంను గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎలక్ట్రికల్ బైక్ వాహనాలతో వినియోగదారులకు నాన్యమైన సేవలు అందించాలని, రానున్న కాలంలో పెట్రోల్ తో నడిచే బైక్ లను కొనలేని పరిస్థితి వస్తుందన్నారు. పర్యావరణం, కాలుష్యం కాకుండా ఉండడానికి బ్యాటరీ బైకులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం బ్యాటరీతో నడిచే బైక్ లను ఎమ్మెల్యే పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నిజాముద్దీన్, నవీన్ గౌడ్, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌ను సన్మానించిన షాపురం టింకు రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ప్రకటించడంతో. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపూరం టింకు రెడ్డి నవీన్ యాదవ్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచితంగా ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత...




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) ః మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లో ప్రభుత్వ పాఠశాలకు నె క్నాంపూర్ బ్రాంచ్ ఐడిబిఐ బ్యాంక్ రెండు లక్షల రూపాయల విలువ చేసే ఫర్నిచర్‌ని ఉచితంగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డితో పాటు నాయకులు రామక్రిష్ణారెడ్డి, శ్రీరాములు, బ్యాంక్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రం సుభిక్షం - మాజీ సర్పంచ్ గోదాదేవి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేద ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారని మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం చెప్పారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు గురువారం మాజీ సర్పంచ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాలనకు, నాయ కత్వంపై నమ్మకంతో గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమ కోసం పార్టీలో చేరు తున్నట్లు పార్టీలో చేరిన వారు వివరించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, నాయకులు జంగయ్య, పోశయ్య, కుమార్, చుక్కలయ్య ,కోట్ల గోపి, ద్రోణాదుల వెంకటయ్య, మహేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన షాద్ నగర్ ఏసిపి



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (అక్టోబర్0 9) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించడంతో గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల కోసం ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను స్థానిక ఎంపీడీవో కుసుమ మాధురితో కలిసిషాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐలు జానకిరామ్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సై వెంకట్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. సాయంత్రం 5 గంటల వరకు ఏ ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ గ్రామశాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం శ్రీమాత చండి ఉపాసకులు రేవల్లి రాజు శర్మ, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, పలువురు నాయకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు మేజర్‌న్యూస్, కందుకూరు

# రావల్‌కోల్‌లో మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవన నిర్మాణం ప్రారంభం

● ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం

**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 9):**
ఉపాధి సృష్టి దేశ అభివృద్ధికి పునాది అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రం, రాష్ట్రం రెండూ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

గురువారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో గీతానగర్, నవజీవననగర్ మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కొత్త భవనాన్ని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ,.. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉపాధి సృష్టి కోసం రూ.4 లక్షల కోట్లు కేటాయించింది. యువశక్తి దేశ పురోగతికి కీలకం," అన్నారు.

ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ,.. "రావల్‌కోల్‌లో ఏర్పాటు చేసిన మైక్రో ఇండస్ట్రీతో దాదాపు 4 వేల మందికి ఉపాధి లభిస్తుంది. నగర శివార్లలో పరిశ్రమల అభివృద్ధికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది," అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ శివశేషగిరిరావు, అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్‌కుమార్, ఇండస్ట్రియల్ ఫెడరేషన్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, మైక్రో అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, హరత్ రెడ్డి, గోపని వెంకటేష్, మహేందర్, శ్రీశైలం యాదవ్, బిక్షపతి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# తండాలను జీపీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది

● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి
● ఆత్మూర్‌తండాల్లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):**
తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని తాండూరు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల ఆత్మూర్‌తండా, తట్టెపల్లితో పాటుచ పలు గ్రామాలల్లో పర్యటించారు. ఆత్మూర్‌తండాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్టీ సెల్ నాయకులు నారాయణతో పాటు లక్ష్మన్, శివ, వెంకట్, శంకర్.జాదవ్, సురేష్, వీరేందర్, మేహన్‌సింగ్, సేవ్యా, గోపాల్, రాము, జగన్, మాజీ వార్డు సభ్యుడు గోబ్రా, వినాయక్, సజనిబాయి,తో పాటు తదితరులు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్ష్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో పాల్గొన్న నాయకులకు గులాబి కందువాలు వేసి ఎాా ర్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నా తమకు గుర్తింపు లేదని పలువురు తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సరైన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో పార్టీ పై విరక్తి చెంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రుక్మాపూర్ రమేష్‌కుమార్, మన్‌సాన్‌పల్లి రవినాయక్, సీనియర్ నాయకుడు జైరాంతండా జయరాం, మదనంతపూర్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, దుగ్గాపూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కిషన్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తట్టెపల్లి, గాజీపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి సతీమణి మానేమ్మ మృతి చెందడం, తట్టెపల్లి మాజీ సర్పంచ్ పార్వతమ్మ మృతి చెందడంతో ఆయా కుటుంబాలను రోహిత్‌రెడ్డి పరామర్శించారు.



పెద్దేముల్ మండల ఆత్మూర్‌తండాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు గులాభి కాండువ వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



## కార్మికులకు 5వ తేదీలోపు జీతాలివాలి

● నాగారం మున్సిపల్ మేనేజర్‌కి వినతి సమర్పించిన టి.ఎ. ఎం.డబ్ల్యు.యు యూనియన్



**కీసర,మేజర్ న్యూస్,(అక్టోబర్ 09):** మున్సిపల్ కార్మికులందరికీ ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలను చెల్లించాలని టి.ఎ. ఎం.డబ్ల్యు.యు యూనియన్ నాగారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించింది. కార్మికులందరి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. స్వీపర్స్, కామిటీ, వాటర్ మెన్, డ్రైవర్స్, ఎలక్ట్రిషన్స్, సూపర్ వైజర్స్, మారియు బిల్ కారెక్టర్లకు ప్రతి నెల సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. పెరిగిన ధరలతో కుటుంబపోషణ కార్మికులకు భారంగా మారి ఒదని దీపావళిలోపు జీతాలు కార్మికులకు చెల్లించి సబ్బులు, కొబ్బరినూనె, బెల్లంతో ఇవ్వాలని, కార్మికులందరికి ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ 15రోజులలోపు తమ డిమాండ్లను నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శివబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, ఉపాధ్యక్షుడు స్వామి, రవీందర్, ప్రధాన కార్యదర్శి రాములు, సహాయ కార్యదర్శి సాయిలు, వీర స్వామి, సంయుక్త కార్యదర్శి సురేష్, పోచ్చయ్య, లాలయ్య పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తాండూరు జిల్లా ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు రాజకీయ నేతలు



యాలాల, మేజర్ న్యూస్(అక్టోబర్ 9):రోడ్డు ప్రమాదంలో జుంటుపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాంచందర్ (46)బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు.యాలాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్య గొల్ల లలితమ్మ ఫిర్యాదు మేరకు ద్విచక్ర వాహనంపై తాండూరుకు వెళుతుండగా రాసుల్ పూర్ సమీపంలో ద్విచక్ర వాహనానికి అడ్డంగా అడవి పందులు రావడంతో అదుపుతప్పి పడిపోయాడు తలాకు తీవ్రంగా గాయపడిన ఆయన్ను108 వాహనంలో తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తీసుకువెళుతున్నగా మార్గమధ్యలో తన భర్త చనిపోయారని తన భర్త మృతి చెందాడని భార్య లలితమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

## శివాలయ నిర్మాణానికి ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి విరాళం..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) శివాలయ నిర్మాణానికి కృషి చేస్తామని ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి 60సంచుల సిమెంటు, రూ.18వేలు, ఇసుక సుమారు రెండు కలిపి 40 వేల రూపాయల మెటీరియల్ పంపించడం జరిగింది. ఈ సందర్భంగా బుయ్యని రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి నుండి రాజీవ్‌నగర్ తాండలో తుల్జా భవానీ మాత విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

▶▶ ఈనెల 10 నుండి 12 వరకు తుల్జాభవానీమాత విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ▶▶ ముఖ్య అతిథిగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

▶▶ వివరాలు వెల్లడించిన విగ్రహదాత, ఆలయ నిర్మాణ కర్త ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్ తాండలోమాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిల సొంత నిధులు సుమారు 8లక్షల రూపాయలతో నిర్మించించి విగ్రహాలు సమకూర్చిన తుల్జాభవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలను శుక్రవారం నుండి ఈనెల 12వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు మేరావత్ రమేష్‌నాయక్, కొల్కులపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్‌లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 12న నిర్వహించనున్న తుల్జాభవానీమాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆలయ నిర్మాణకర్తలు, విగ్రహ దాతలు ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ దంపతులు భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని రమేష్‌నాయక్, దుర్గాప్రసాద్‌యాదవ్‌లు కోరారు.

### యువజన కాంగ్రెస్‌తో సామిడి చరణ్ రెడ్డికి సంబంధం లేదు : రాష్ట్ర కార్యాలయం స్పష్టం



బాలాపూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సామిడి చరణ్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అని ఫ్లెక్సీలు, పోస్టర్లలో ప్రచారం చేయడం తప్పుడు అని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం స్పష్టం చేసింది. చరణ్ రెడ్డికి పార్టీతో ఎటువంటి అధికారిక హోదా లేకపోవడమే కాక, ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని, కాంగ్రెస్ వెల్లడించింది. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, పార్టీకి గుర్తింపు ఉన్నవారికి మాత్రమే అధికారిక హోదాలు ఉంటాయని స్పష్టం చేసిందన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ హెచ్చరించారు.

## విశ్వకర్మ స్వర్ణకారుల ఆధ్వర్యంలో అలై బలై ఉత్సవం




బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): దసరా ఉత్సవాల సందర్భంగా నగరంలోని విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీ నటుడు ప్రియదర్శిని హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరోజు బాలేష్ చారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రముఖులు, స్వర్ణకార సమాజ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, సమాజ అభివృద్ధిపై చర్చలు కూడ జరిగాయి.

## గాంధీనగర్‌లో యువతి అదృశ్యం.. తండ్రి ఫిర్యాదు

**"మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.. పోలీసులు కేసు నమోదు"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):ఇంటిముందు ముగ్గు వేస్తూ కనిపించిన యువతి కనిపించకపోవడంతో కలకలం స్థానిక యువకుడు శరత్‌పై అనుమానం వ్యక్తం చేసిన తండ్రి.రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో ఒక యువతి అదృశ్యమైంది. ఈ మేరకు ఆమె తండ్రి మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. మీర్ పేట్ సీఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..ఫిర్యాదుదారు తండ్రా మహేష్ (40), వృత్తి: సెంటరింగ్ వర్క్, గాంధీనగర్, బడంగ్పేట్ నివాసి. ఆయన కుమార్తె తండ్రా స్నేహ (20), పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని. గురువారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో ఇంటి ముందు ముగ్గు వేస్తూ ఉన్న స్నేహ, కొద్ది సేపటికి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాల్లో వెతికారని ఫిర్యాదు మేరకు పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఫిర్యాదులో మహేష్ తన కుమార్తె అదృశ్యానికి గాంధీనగర్‌కు చెందిన శరత్ అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేశారు. మీర్ పేట్ పోలీసులు (కేసు నం.. 1289/2025, సెక్షన్) మహిళ అదృశ్యం కింద నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎన్. శంకర్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీనివాస్ రావు (ఫోన్: 8712578796) పర్యవేక్షిస్తున్నారు. యువతి గల్లంతు నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వెతుకులాట ప్రారంభించారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన పృధ్వీరాజ్‌కు బిజెపి నేతల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): మాడ్గుల మండల బిజెపి ఉపాధ్యక్షులు ఎరుకలి కాటంగౌడ్, నాగమణి దంపతుల చిన్నకుమారుడు ఎరుకలి పృధ్వీరాజ్‌గౌడ్ మాడ్గుల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పూర్తిచేసి ఇంటర్ అనంతరం మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ శివరాంరెడ్డి, బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, మాడ్గుల మండల పార్టీ అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ తదితరులు గురువారం మాడ్గులకు చేరుకొని బిజెపి మండల ఉపాధ్యక్షులు కాటంగౌడ్, ఎంబిబిఎస్ సీటు సాధించిన పృధ్వీరాజ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి మండల ఉపాధ్యక్షులు కాటంగౌడ్ కుమారుడు ఉన్నత విద్యలో భాగంగా ఎంబిబిఎస్ సీటు సాధించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## కాట్రగానితాండలో పిడుగుపాటుకు కాడెద్దు మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09): మాడ్గుల మండలం కాట్రగానితాండలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటు సంభవించి 70వేల రూపాయల విలువ చేసే కాడెద్దు మృతి చెందింది. యువజన కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పవన్ నాయక్ తెలిపిన వివరాల మేరకు కాట్రగానితాండకు చెందిన కాట్రావత్ హేమా అనే రైతుకు చెందిన కాడెద్దును తన వ్యవసాయపొలంలో మేతకు వదలగా భారీ వర్షానికి పిడుగుపాటు సంభవించి హేమానాయక్ కు చెందిన ఎద్దు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన హేమానాయక్ ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పవన్‌నాయక్ కోరారు.

## మల్కా పహాడ్ తండా విద్యుత్ లైన్ క్లియర్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:8): మండల పరిధి లోని మల్క పహాడ్ తండా లో నీ విద్యుత్ లైన్ ను మార్చాలని గ్రామస్థులు చాలా సార్లు గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేద నీ అతండా మాజీ ఎం పి టి సి గోబ్రా నాయక్ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు మా తండలో విద్యుత్ లైన్ లూజు లైనును బాగుచేయలని తెలిపామని గోబ్రా నాయక్ అన్నారు. ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు అని ఆయన అన్నారు. ఈ రోజు విద్యుత్ లైన్ క్లియర్ అయింది అని ఆయన అన్నారు. తండా వాసులు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగునాయక్, లాలూ నాయక్, రాజు నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా

**-రిజర్వేషన్లు కలిసి రావడానికి బిఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటుంది**

**-హైకోర్టు తీర్పుపై శంషాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్ రావు స్పందన**



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలేసి బీసీ రిజర్వేషన్లపై దొంగనాట కాలాడుతుందని బీఆర్ఎస్ శంషాబాద్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు అన్నారు. ఆరు గ్యారెంటీలు 420 హామీల మాదిరిగానే 42% శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రాలాడుతున్నారు. హైకోర్టు తీర్పుతో ఇలాంటి నాటకాలు మానుకోవాలన్నారు. 55 ఏళ్లు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో డిల్లీ వేదికగా రిజర్వేషన్లపై పోరాటం చేయాలి. అందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మద్దతు తెలుస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు సాధనకు కృషి చేయాలని ప్రజలను ఆయోమయాని గురిచేయకుండ పరిపాలన చేయాలని మోహన్ రావు అన్నారు.

## తుర్కయంజాల్‌లో కాన్షీరాం వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 09) : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, మాన్యవర్ కాన్షీరాం తన నాలుగు దశబ్దాలకు పైగా సుదీర్ఘ సామాజిక మరియు రాజకీయ జీవితంలో దళితులు మరియు వెనుకబడిన కులాల ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఎస్పీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ అన్నారు.గురువారం కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు,మల్లెల రఘు,యడవల్లి శ్యామ్, భూతం రమణ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు ఇకనైనా మేలుకోండి?

**-బిసిలకు దక్కే వాటాను ఆపటానికి అగ్ర కులాలు కాచుకున్నాయి**

**- రంగారెడ్డి జిల్లా బి సి సేన ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:9): ఓ బి సి. సమాజ మా ఇంకెన్నేళ్ళు ఈ బానిసత్వం మనం అగ్రవర్ణాల చేతిలో అటబొమ్మలుగా ఉందామా అని బి సి సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ అవేశం వ్యక్తపరిచారు. అమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఈ రోజు బి సి లకు 42/. శాతం స్థానిక సంస్థ ల్లో రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చి తల పడు తుంటే అగ్రకులాలు ఎలాగైనా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ఆపాలని పెద్ద కుట్రతో రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఆమె అన్నారు. ఈ రోజు హైకోర్టులో వాదోపవదనలు విన్న న్యాయమూర్తి లు నలుగువారా లు వాయిదా పడింది అని ఆమె అన్నారు. మనకు ఎమ్మెల్యే, ఎంపి, సీట్లలో బి సి లకు రిజర్వేషన్ లు మనకు లేవు. కాని మనకు వర్తించే స్థానిక సంస్థల ఎన్నికల లో కూడా మనకు సముచిత న్యాయం దక్కకుండా అగ్రకులాల వారు అడుగడుగునా అడ్డుతగులుతున్నరని జయ శ్రీకాంత్ అవేశం వ్యక్తం చేశారు.%అ% ఈ ప్పటికైనా అన్నిపార్టిలలో ఉన్నా బి సి నాయకుల్లారా మేల్కొని మనము కూడా అగ్రకులాల వారి వెంబడి పడాలని అమే సూచించారు. ఈ రిజర్వేషన్లు మారి జనరల్ కేటగరీలో రిజర్వేషన్లు వచ్చిన ఆయా స్థానాలలో బి సి లు పోటీచేసి గెలుపొందా లని గెలవాలని జయ శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

# సమాచార హక్కు చట్టం : ప్రజాస్వామ్యానికి పునాది

- ✦ పౌరులను శక్తివంతం చేసే చట్టం
- ✦ టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి
- ✦ హెూలీ మేరీ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టీఐ వారోత్సవాలు ఘనంగా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 9):**
ప్రజాస్వామ్యంలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ యాక్ట్ -2005) కీలక పునాది అని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు.

మేడ్చల్ జిల్లా కీసర మండలం బోగారం గ్రామంలోని హెూలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆడిటోరియంలో గురువారం జరిగిన సమాచార హక్కు దినోత్సవం-2025 అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. కే. రవితేజ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ,...
"సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి హృదయధ్వని. పౌరులు ప్రశ్నిస్తేనే ప్రభుత్వం బాధ్యతాయుతంగా మారుతుంది. సమాచారం పొందే హక్కు పౌరులకు రాజ్యాంగబద్ధమైన అధికారం. ఈ చట్టం వల్ల ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత పెరిగి, ప్రజల నమ్మకం బలపడింది," అన్నారు.

"ఆర్టీఐ చట్టం కేవలం పరిపాలనా నియమం కాదు, ఇది మానవ హక్కుల పరిధిలో వచ్చే చట్టం. 1948లో యునివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ద్వారా సమాచార హక్కు అంతర్జాతీయ గుర్తింపుపొందింది. దానినే ప్రేరణగా తీసుకుని భారత్ 2005లో సమాచార హక్కు చట్టాన్ని చట్టబద్ధం చేసింది," అని వివరించారు.

. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a)- మాట్లాడే స్వేచ్ఛ, ఆర్టికల్ 21 - జీవన హక్కుం ఇవే ఆర్టీఐ చట్టానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. అలాగే సుప్రీం కోర్టు తీర్పులలో స్టేట్ ఆఫ్ యూపీ వర్సెస్ రాజనారాయణ్ (1975), ఎస్.పీ. గుప్తా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1982) సమాచార హక్కుకు మార్గదర్శకాలుగా నిలిచాయని గుర్తుచేశారు.

"ఆర్టీఐ వల్ల ప్రజల పాలనపై హక్కు బలపడింది. అవినీతి అడ్డుకట్టపడింది. ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు స్పష్టమైన అవగాహన లభిస్తోంది," అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. బాలకిష్టా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,..
"భారతదేశం యువశక్తితో నిండి ఉంది. దేశ జనాభాలో 65 శాతం మంది యువతే ఉండగా, వారిలో సగానికి పైగా 25 సంవత్సరాల లోపు యువకులే. యువతే దేశ భవిష్యత్తు, అభివృద్ధి దిశలో నడిపే శక్తి," అన్నారు.

"భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ఈ విజయానికి విద్య, అవగాహన, కృషి ప్రధాన కారణం. ఆర్టీఐ చట్టం ద్వారా యువత ప్రభుత్వ బాధ్యతను అర్థం చేసుకుంటుంది. చట్టాలపై అవగాహన కలిగిన పౌరులే సమాజానికి నిజమైన బలం," అని ఆయన అన్నారు.

విశిష్ట అతిథి డా. కే. రవితేజ (ఉస్మానియా యూనివర్సిటీ) మాట్లాడుతూ,..
"సామాజిక విద్యతో పాటు న్యాయ అవగాహన కూడా ప్రతి విద్యార్థికి అవసరం. ఆర్టీఐ చట్టం ప్రజాస్వామ్యానికి కంచె లాంటిది. ప్రతి పౌరుడు దీన్ని తెలుసుకొని వినియోగించుకోవాలి," అన్నారు.

"మాటా, తూటా రెండూ జాగ్రత్తగా వాడాలి. అవి కత్తెరలా కాకుండా సూదిలా ఉండాలి. బాధ్యతాయుత ఆలోచనతోనే సమాజం మారుతుంది," అని ఆయన విద్యార్థులకు సందేశమిచ్చారు.

కళాశాల చైర్మన్ డా. అరిమంద సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ,...
"ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి వంటి ప్రతిభావంతుడు మా కళాశాలకు రావడం గర్వకారణం. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో చైతన్యం నింపింది," అన్నారు.

ఫౌండర్ చైర్మన్ డా. అరిమంద వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,..
"ఆర్టీఐ చట్టం ప్రజలకు హక్కు ఇచ్చి, ప్రభుత్వానికి బాధ్యత విధించింది. ఈ చట్టం వల్ల ప్రజలు పరిపాలనలో భాగస్వాములవుతున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యం పెంచుతాయి," అన్నారు.

కళాశాల సెక్రటరీ డా. అరిమంద విజయ శారద రెడ్డి మాట్లాడుతూ,..
"పారదర్శకత ఉన్నచోటే ప్రజాస్వామ్యం వికసిస్తుంది. సమాచార హక్కు చట్టం పౌర అవగాహన పెంచడంలో అద్భుత పాత్ర పోషిస్తోంది," అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడెమిక్ డీన్ డా. పి. చంద్రశేఖర్,ప్రిన్సిపాల్ డా. జి.బి.వి. సుబ్రహ్మణ్యంలు యాజమాన్యం,కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధాన అతిథులకు సన్మానం నిర్వహించారు.
అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





ఆర్టీఐను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాల కిష్టా రెడ్డి..


కళాశాల ఫౌండర్ చైర్మన్ వర ప్రసాద్ రెడ్డి

## సైబేజ్ ఆశ కంపెనీ మహిళలకు చేయుత.. సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్



**పూడూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09):**
మహిళలు స్వయం శక్తితో ఎదగాలని సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ పేర్కొ న్నారు. గురువారం మండల పరిధిలోని సిరిగాయపల్లి గ్రామంలో సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో 10 మంది కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతా ల్లో ఉండే మహిళలకు ఉపాధి కల్పించేందుకు మూడు నెలలు శిక్షణ ఇచ్చిన ట్లు తెలిపారు. మహిళలు స్వయం శక్తితో అభివృద్ధి చెంది ముందుకు సాగేం దుకు సైబేజ్ ఆశా సాఫ్ట్వేర్ కంపెనీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూచి ంచారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత వెంకట దాస్, సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, ఉపాధ్యాయులు జివిస్ ప్రవీణ్ కుమార్, లాస్య,మానస, ధనలక్ష్మి,మంజుల,కావ్య, మాధవి, మహే శ్వరి, నమిత, స్వరూప, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 9):**
కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్న రీ కళాశాలలు, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని మైనారి టీ నాయకులు ఎస్ఎం.గౌసన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య పరంగా వెనకబడిన ఈ ప్రాంతంలో మెడికల్, వెటర్నరీ కళాశాలలు, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను సీఎం రేవంత్‌రెడ్డి మంజూర్ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న తరుణంలో విద్యాసంస్థలను లగచర్లకు తరలిస్తే ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. విద్యాసంస్థలు తరలిపోకుండా పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ కొడంగల్‌లో అఖిల పక్షం సమావేశం నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్దామన్నారు.

# బస్ చార్జీల పెంపు వెంటనే రద్దు చేయాలి

**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్):**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఆర్టీసీ బస్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, మేడ్చల్ బస్ డిపో ముందు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు గురువారం ధర్నా చేపట్టారు. పేదల ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు చార్జీల పెంపుతో పేదలపై తీరని భారాన్ని మోపిందని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాకు ముందు బిఆర్ఎస్ నాయకులు మేడ్చల్ మార్కెట్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి, పట్టణ ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ బస్ డిపో చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన "ఆరు గ్యారంటీలు ఎక్కడ?" అంటూ నినాదాలు చేస్తూ, ప్రజల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. బస్ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ,.. "ఎన్నికలకు ముందు 6 గ్యారంటీలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది. ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు," అన్నారు. "పేదల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి మీద భారాలు మోపడం అన్యాయం. బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి," అని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, రాయిలాపూర్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రణదీప్ రెడ్డి, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, సుదర్శన్, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ⏩ బిఆర్ఎస్ ధర్నా... ⏩ పేదలపై భారమోపిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేడ్చల్ నాయకుల ఆగ్రహం



# మామూళ్ల ఒత్తిడి.. తగ్గిన ఆసక్తి..!

- మద్యం టెండర్లకు ఆసక్తి చూపని వ్యాపారవేత్తలు
- వికారాబాద్ ఎక్సైజ్ అధికారుల తీరుతో నష్టపోతున్న వ్యాపారులు
- ప్రతి వైన్స్ నుండి అధికారులకు నెల నెల మామూళ్లు ఇవ్వాల్సిందే..
- గత సంవత్సరం 59 మద్యం షాపులకు 2637 దరఖాస్తులు
- ఈ సారి నిన్నటి వరకు వచ్చిన దరఖాస్తులు 15 మాత్రమే
- గత సంవత్సరాలతో పోల్చితే భారీగా పడిపోయిన దరఖాస్తులు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09)**: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం షాపులకు టెండర్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ, వికారాబాద్ జిల్లాలో వ్యాపారవేత్తల ఆసక్తి గణనీయంగా తగ్గినట్లు తెలుస్తుంది. మద్యం షాప్‌లకు దరఖాస్తులు ప్రారంభమైతే వికారాబాద్‌లో పండుగ వాతావరణ కనిపించేది. ఎక్కడ చూసినా మద్యం టెండర్లపై చర్చలు జరిపేవారు. కాని ఇప్పుడు ఆ హడావుడి ఎక్కడ కనిపించడం లేదు. మద్యం టెండర్లపై వ్యాపారులు ఆసక్తి చూపక పోవడం వెనుక ఎక్సైజ్ అధికారులే ప్రధాన కారణమనే వాధన వినిపిస్తుంది. గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 59 మద్యం షాప్‌లకు 2637 దరఖాస్తులు రాగా ఈ ఏడాది మాత్రం దరఖాస్తులు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు 100 దరఖాస్తులు కూడా దాటకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వివిధ శాఖల అధికారులుకు ప్రతి వైన్స్ నుండి నెల నెల మామూళ్లు ఇవ్వాల్సి వస్తుందని దీంతో తమ నష్టాల పాలవుతున్నామని పలువురు వ్యాపారులు గోప్యంగా చెబుతున్నారు. ఈ ఏడాది జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు మొత్తం 59 మద్యం షాపులకు టెండర్ల దరఖాస్తులు స్వీకరిస్తుండగా, నిన్నటి వరకు కేవలం 15 దరఖాస్తులు మాత్రమే అందినట్లు తెలుస్తుంది. దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 26న ప్రారంభమై, అక్టోబర్ 18 వరకు కొనసాగనుంది. గత సంవత్సరాలతో పోల్చితే ఈసారి స్పందన తక్కువగా ఉండటంపై అధికారులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే వ్యాపార వర్గాల సమాచారం ప్రకారం, టెండర్ ఫీజు గతంలో కంటే పెరిగి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకూ ఉండటంతో పాటు, షాపులు ప్రారంభమైన తర్వాత ప్రతి నెలా వివిధ శాఖల అధికారులకు "మామూలు" పేరిట పెద్ద మొత్తాలు చెల్లించాల్సి వస్తోందని విశ్వసనీయ సమాచారం. ఇందువల్ల మద్యం దుకాణాల యజమానులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో కొత్తగా టెండర్ వేసి వ్యాపారం చేయడం లాభదాయకం కాదని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖలో చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి అధికారి వరకు మామూళ్ల పేరుతో ఒత్తిడి పెరగడంతో వ్యాపారవేత్తలను మరింత వెనక్కి నెడుతోందని సమాచారం. దీంతో వికారాబాద్ జిల్లాలో 59 షాపులకు సరిపడా దరఖాస్తులు రాకపోవడం రాష్ట్ర ఎక్సైజ్ శాఖను ఆందోళనకు గురి చేస్తోంది.

# BC లకు రేవంత్ రెడ్డి ఘరానా మోసం

## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):** బీసీలను రేవంత్ రెడ్డి ఘరానా మోసం చేశారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. BC రిజర్వేషన్ల పైన రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూటకో మాట మాట్లాడారన్నారు. అసాధ్యమని తెలిసినా మాటల గారడీ చేశారని ఆయన తెలిపారు. ఒకసారి కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటూ హడావుడి చేశారు, మరోసారి పార్టీపరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తున్నామని ఇలా పూటకో మాటతో ఇన్నాళ్లు కాలయాపన చేశారని పేర్కొన్నారు. చివరకు చెల్లదని తెలిసినా కూడా ప్రజలను మోసం చేసేందుకు జీవో తెచ్చిన రేవంత్ రెడ్డి... ఆపై తన అనుచరులతో కోర్టులో కేసు వేయించారన్నారు. కోర్టులో స్టే వచ్చేలా రహస్య మంతనాలు చేసి, డ్రామాల మీద డ్రామాలు ఆడి ఎట్టకేలకు తాను అనుకున్నట్టుగానే బీసీలను మోసం చేశారని తెలిపారు. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం రేవంత్ రెడ్డికి లేదు అందుకే ఇన్ని డ్రామాలకు పూనుకుని ప్రజలు మరియు నాయకుల విలువైన సమయాన్ని వృధా చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి మీ కపట నాటకాలతో ఇన్నాళ్లు BCలను మోసం చేసినందుకు వారి ఆగ్రహనికి గురికాక తప్పదు అని ఆయన హెచ్చరించారు.

# ఏటీసీ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09):** తెలంగాణ ప్రభుత్వం స్కిల్ డెవెలప్ మెంట్ శిక్షణ కేంద్రంలో భాగంగా అడ్వాన్ టెక్నాలజీ సెంటర్ భవనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్ డెవెలప్ మెంట్ శిక్షణ కేంద్రంలో భాగంగా కందుకూరు మండలం పంజగూడ రెవెన్యూ పరిధిలో నిర్మిస్తున్న ఏటీసీ నూతన భవనంలోని గదులు, మిషనరీ ఏర్పాటు చేసే హోల్‌ను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు ఏటీసీ అందుబాటులో ఉండే విధంగా మిషనరీ, ఇతర పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఏటీసీ ప్రిన్సిపల్‌కు సూచించారు. భవనంలో పనులు 90 శాతం పూర్తి అయ్యాయని మిషనరీ రావల్సి ఉందని ప్రిన్సిపల్ వివరించారు. కలెక్టర్ వెంట కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తాహసీల్దార్ కె.గోపాల్,ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు పక్కన పెట్టి ప్రజలపై భారం.. హరీష్‌రావు...

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) ః కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పక్కన పెట్టి ప్రజలపై టికెట్ల చార్జీలు పెంచి భారం మోపుతుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చలో బస్ బవన్‌కి బయలుదేర గా మణికొండ మున్సిపల్‌లోని అధ్యక్షులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, అందెలక్ష్మణ్ ఆద్వర్యంలో నాయకులతో కలిసి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్‌రావుతో కలిసి మోహదీపట్నం నుండి బస్‌టికెట్ తీసుకొని మరి బస్ బవ న్‌కి తరలివెళ్లారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడవారికి ఉచితంగా బస్ ఇచ్చి ఇంట్లో మగవారి దగ్గరి నుండి డబుల్ చార్జీలు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. బస్సుచార్జీలను రౌండ్ ఫిగర్ పేరిట, టోల్‌గేట్ పేరిట, విద్యార్థుల బస్ పాస్‌పేరిట, పండుగల పేరిట రెట్టింపు చేస్తూ ప్రజలను దోపిడి చేస్తుందని సంబంధింత అధికారి మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కొంతమంది నాయకులను హౌజ్ అరెస్టు చేసి గృహనిర్భందం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగం శ్రీకాంత్, శ్రీశైలం, భాను చందర్, సుమనళిని, మహేందర్, సింగదాసరి శ్రీబాబు, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, బాబురావు, యాలల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్‌లో జియో కంపెనీ జాబ్ మేళా

- అక్టోబర్ 11న ఐటీఐ కాలేజీలో
- యువతీ యువకులకు మంచి ఉద్యోగావకాశం
- రూ.15,000 నుండి రూ.20,000 వరకు జీతం



జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం.రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 9):** మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక తెలిపారు. ఈ మేళా అక్టోబర్ 11వ తేదీ శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రాంగణంలో (Plot No:12-188, సెషన్ కోర్టు పక్కన) జరగనుంది.

**రిలయన్స్ జియో కంపెనీ ఉద్యోగాలు:**

ఈ జాబ్ మేళాలో ప్రముఖ టెలికమ్యూనికేషన్ సంస్థ రిలయన్స్ జియో, హైదరాబాద్ పాల్గొంటోంది. సంస్థలో ఖాళీగా ఉన్న 'జియో ఫైబర్ ఇంజనీర్ ట్రైనీలు' మరియు 'జియో ఫైబర్ అసోసియేట్' పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

**అర్హతలు, జీతం వివరాలు:**

ఈ పోస్టులకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి నెలకు 15,000 నుండి 20,000 వరకు జీతం ఇవ్వబడుతుంది. ఎంపికైన వారు మియాపూర్, కూకట్‌పల్లి, ఏఎస్‌రావు నగర్, సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

**దరఖాస్తు విధానం:**

ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా Employment Card (Job Seeker Option) కోసం www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌లో ముందుగా నమోదు చేసుకోవాలి. రిజిస్టర్ అయిన అభ్యర్థులు జాబ్ మేళాలో హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

**మరిన్ని వివరాలకు:**

అభ్యర్థులు ఈ ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు – ఫోన్ నంబర్లు... 9398038388, 9281435286, 7981772524, 9866465024, 7386809422.

# కేశంపేటలో రక్తదాన శిబిరం



**కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 09):** కేశంపేట మండల కేంద్రంలో గురువారం కెనరాబ్యాంకు మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆమన్‌గల్ లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంత మైంది. ఈ రక్తదాన శిబిరంలో బ్యాంకు సిబ్బందితో పాటు 20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైన్స్ క్లబ్ కార్యదర్శి అంజయ్య, సభ్యుడు అంజిరెడ్డి, కెనరా, ఎస్‌బిఐ మేనేజర్లు నవీన్, కిరణ్‌లతో యువకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే ప్రభుత్వానికి చెంపపెట్టు

### భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు విధించడంపై భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ తనదైన శైలిలో ఇలా స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్ష సారధ్యంలో ప్రభుత్వం స్పష్టంగా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ... రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అవమానించారని రాజగోపాల్ గౌడ్ విమర్శిస్తూ ఆరోపించారు. హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రజలను అయోమయానికి గురించేస్తు మోసం చేస్తున్నారన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన రాహిత్యమనే అనుకుంటా ఎందుకంటే... అస్తమానం తమిళనాడులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేదా అని మాట్లాడే ముఖ్యమంత్రికి కనీసం తొమ్మిదో షెడ్యూల్ వున్నదని తెలుసా అని ప్రశ్నించారు. నాడు తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత నాటి కేంద్ర ప్రభుత్వం ద్వారా తొమ్మిదో షెడ్యూల్ లో ఆమోదింప చేసుకుని తమ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిందని ఈసందర్భంగా ఆయన గుర్తుచేశారు. చెయ్యడం చేతగాక మద్యల దరువు అన్నట్టుంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఎందుకంటే కేంద్రంలో నేడు బలమైన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ వాళ్ళ అధినాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటు సమావేశాల్లో ఎప్పుడైనా 42% బీసీ రిజర్వేషన్ల కల్పనపై మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఆ అఖిలపక్షాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కల్పనపై మాట్లాడాలన్నా కనీస అవగాహన కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేనట్టు ఉందని ఈ సందర్భంగా రాజగోపాల్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గారి చేష్టలు మాని ప్రజలకు చిత్తశుద్ధితో రిజర్వేషన్లు కల్పన కోసం శాఖ పరమైన చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకుని బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల అమలు కోసం పాటుపడాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడు మద్దతుగానే ఉంటుంది దానికి రాజ్యాంగబద్ధమైన చట్టంతో 42% శాతం రిజర్వేషన్లు కల్పన కోసం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పంతంగి రాజగోపాల్ అన్నారు. రిజర్వేషన్ ఏవై ఉన్నా సరే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మెజారిటీ ఎంపీటీసీలు మరియు జిల్లా పరిషత్ భారతీయ జనతా పార్టీ ఘన విజయంతో సాధించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా ప్రజల పక్షాన నిలబడి మరింత ఉత్సాహంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# 2015 పారిస్ (ఫ్రాన్స్) ఒప్పందాన్ని అన్ని దేశాలు అమలుపరచాలి

**-ఫోర్ వాటర్ కాన్సెప్టును విధిగా అన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టాలని పిలుపు -ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వలసలు.**

**- రాజేంద్రనగర్ పారిశ్రామిక వాడ వల్ల కలిగిన సమస్యలు జాతీయ సదస్సులో ప్రస్తావన**

**-తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జాతీయ సదస్సులో ప్రసంగించిన అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి**

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09) : తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే జాతీయ సెమినార్లో మొలిగిద్ద కు చెందిన రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి తన పరిశోధన పత్రాన్ని సమర్పిస్తూ వాతావరణ మార్పులపై 2017 ఫ్రాన్స్ లోని పారిస్లో జరిగిన ఒప్పందాన్ని అన్ని దేశాలు అమలు చేయాలని వాతావరణ మార్పులను పూర్తిగా అరికట్టే చర్యలు అన్ని దేశాల విధిగా తీసుకోవాలని పునరుద్ఘాటించారు. అలాగే ఈ వాతావరణ మార్పుల ద్వారా వ్యవసాయ పంటల ఉత్పత్తి బాగా తగ్గిపోతుందని చిన్న సన్నకారు రైతుల యొక్క జీవన విధానం అలాగే వ్యవసాయ రంగం నువ్వు నమ్ముకున్న శ్రామిక వర్గం బాగా ఆర్థికపరంగా నష్టపోయి పేదరికంలోకి జారుతున్న నేపథ్యంలో సంవత్సరం మొత్తం మూడు పంటలకు నీటిని అందించే గొప్ప మార్గం అయిన ఫోర్ వాటర్ కాన్సెప్టును విధిగా అన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టాలని తెలిపారు. ఈ ఫోర్ వాటర్ కాన్సెప్టులో రైన్ వాటర్ సర్ఫేస్ వాటర్, గ్రౌండ్ వాటర్ ,సాయిల్, మాయిచ్చర్ అనే నాలుగు అంశాలను జాగ్రత్తగా ఒడిసి పట్టుకుంటే ఆ ప్రాంతంలో నీటి కరువే రాదని అతి తక్కువ ఖర్చుతో సంవత్సరానికి మూడు పంటలకు నీటి సౌకర్యాన్ని కల్పించుకోవచ్చని తెలిపారు. దీనికి ఉదాహరణగా రాజస్థాన్ రాష్ట్రాన్ని చెప్పారు దేశంలో రాజస్థాన్ రాష్ట్రం దీని ద్వారా మూడు పంటలకు సరిపోయే నీటి ని సమృద్ధిగా పొందుతుందని అక్కడ రైతులు ఎక్కడికి వలస వెళ్లకుండా ఆగిపోయారని,వారి ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని తెలపడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ దగ్గర గొట్టి గారి పల్లి దీనికి మంచి ఉదాహరణ. ఈ ఫోర్ వాటర్ కాన్ సెప్ట్ దేశంలోని అన్ని రాష్ట్రాలు విధిగా ప్రవేశపెట్టాలని, వాతావరణ మార్పుల ద్వారా ఏర్పడ్డ వలసలను అధిక ద్రవ్యోల్బణం అరికట్టడం, వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి ఈ చర్య ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. దీనిని హనుమంతరావు కాన్సెప్ట్ అని కూడా అంటారని దీనికోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎం చిన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కూడా ఎంతో కృషి చేస్తుందని తెలపడం జరిగింది. అవసరమైన రాష్ట్రాలు ముందుకొస్తే ఈ ఫోర్ వాటర్ కాన్సెప్ట్ గురించి పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని కూడా తెలపడం జరిగింది.అలాగే వాతావరణ మార్పుల వల్ల



దేశంలో వలసలు పెరుగుతాయని ఆహార కొరత ఏర్పడుతుందని, ద్రవోల్బనం పెరిగిపోయి పేద ,మధ్య తరగతి వాళ్ళు ఆర్థికపరంగా నష్టపోతారని, పేదరికం పెరుగుతుందని, పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని విద్యలో డ్రాప్ ఔట్లు బాగా పెరిగిపోతారని, ఇలాంటి దీర్ఘ కాలిక వ్యతిరేక ప్రభావాలు చూపే చర్యలను అరికట్టాల్సిన అవసరం ప్రస్తుతం భారతదేశంలో ఎంతో అవసరం ఉందని పేర్కొన్నాడు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాలో వలసలు పెరిగి, దేశమంతా పాలమూరు కార్మికులు పనిచేయడానికి కారణం వాతావరణ మార్పుల ద్వారా వ్యవసాయ రంగం దెబ్బ తినడమే అని, అదేవిధంగా రాజేంద్రనగర్ ఒకప్పటి పారిశ్రామిక వాడలోని నీటి కుంట వల్ల జరిగిన కాలుష్యం వల్ల వాతావరణం చెడిపోయి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భూమి కాలుష్యం కూడా జరిగిందని దీనివల్ల కొన్నిసార్లు వ్యవసాయ పంటల ప్రయోగాలకు కూడా ఆటంకాలు కలిగాయని పేర్కొన్నారు.ఈ జాతీయ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వారి వారి పరిశోధన పత్రాలు సమర్పించారు.

# రోమా కాలనీలో సీ.ఎన్.ఆర్ కన్వెన్షన్ హాల్ ఘనంగా ప్రారంభం

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోమా కాలనీలో నూతనంగా నిర్మించిన "సీ.ఎన్.ఆర్ కన్వెన్షన్ హాల్" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ కన్వెన్షన్ హాల్ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలకు ఇది చక్కని వేదికగా నిలుస్తుంది అన్నారు. సమాజ అభివృద్ధిలో వ్యాపారవేత్తలు, యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు.
కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బడంగ్‌పేట్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి సదుపాయాలు మరింత ఉపయుక్తంగా ఉంటాయని అభినందించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, చప్పిడి కృష్ణారెడ్డి, చప్పిడి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుల, మత రాజకీయాలపై బీజేపీ ఎప్పుడు రాజీ పడదు



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09): భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణకు మారుపేరు,పార్టీ ఎప్పుడూ నీతి నిజాయితీ నిబంధనాలలో కుల,మత రాజకీయాలపై బిజెపి ఎప్పుడు రాజీ పడదని బడంగ్ పేట్ సీనియర్ నాయకుడు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి తోపాటు మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, ఇకనైనా బురద చల్లే రాజకీయాలకు తెరదించాలని బడంగ్‌పేట్ బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి హెచ్చరించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో బుధవారం నాడు బిఆర్ఎస్ నాయకులు పాత్రికేయ సమావేశంలో బిజెపి నేత అందెల శ్రీరాములు యాదవ్పై చేసిన ఆరోపణలు అసత్యమని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ మత రాజకీయాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడదు. పదేళ్లుగా మీ అనుచరులు అక్రమాలు, కబ్జాలకు పాల్పడలేదని మీరు ఎప్పుడైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారా?" అని వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నించారు...? ప్రతిపక్ష నేతలను కబ్జాదారులుగా చూపించడం తగదన్నారు. మీ వెనకాల ఉన్న వారు కాంగ్రెస్ నేతలను కలుస్తున్నారని మీకు తెలుసా, అని ఆయన ప్రశ్నించారు. మా ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మేము ఎల్లప్పుడూ మా ఇంటి ఆడపడుచుగా గౌరవిస్తాం. ఆమెను ఎప్పుడూ దూషించలేదు. అలాంటి అసత్య ప్రచారం చేయడం తగదు అని తెలిపారు. సుల్తాన్‌పూర్‌లో జరిగిన కార్యక్రమానికి వెళ్లే సమయంలో అందెల శ్రీరాములును హౌస్ అరెస్ట్ చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం అని, దానిపై మాత్రమే స్పందించామని, సబితా ఇంద్రారెడ్డి గురించి ఎలాంటి వ్యాఖ్య చేయలేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకుడు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... క్రమశిక్షణకు మారుపేరు బిజెపి. పార్టీ ఎప్పుడూ నీతి, నిజాయితీతో ముందుకు సాగుతుంది అని అన్నారు. బిజెపి హిందూ ధర్మానికి, సమానత్వానికి అండగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో రోహింగ్యా వర్గాలకు సంబంధించిన విద్యా బోధనలో హిందూ ధర్మాన్ని అవమానపరచే విధానం కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ అంశంపై స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని కోరితే, దానిని విమర్శగా మలచడం సరైంది కాదన్నారు. చివరిగా చెరుకుపల్లి వెంకటరెడ్డి బిఆర్ఎస్ నాయకులకు హితవు పలుస్తూ, ఇకనైనా భారతీయ జనతా పార్టీపై బురద చల్లే రాజకీయాలు మానుకుని ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, బిజెపి కార్యకర్తలు సైదులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్‌లో శ్రీ ఖాదీ ట్రెండ్స్ ఆర్గానిక్' షాప్ ప్రారంభం

**"టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 09):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్‌పేట్‌లో శ్రీ ఖాదీ ట్రెండ్స్ ఆర్గానిక్ ఖాదీ ప్రొడక్ట్స్' షాపు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని షాపును వారి చేతుల మీదగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ..దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఖాదీ ఉత్పత్తులు గ్రామీణ కళాకారుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులు స్వదేశీ ఉత్పత్తుల విక్రయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, నయన చారి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.